ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 206
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | సోమవారం 20 జనవరి 2025 | పేజీలు 6

## వాకర్స్ సమస్యలు తీర్చేందుకు కృషి



5

సముద్రం గండి ప్రాంతానికి చాలా గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర రవాణా శాఖ, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గం ప్రాంతంలోని సముద్రం గండి ప్రాంతంలో కరీంనగర్ కాశ్మీర్ గడ్డ ( ఉమెన్స్ కాలేజ్) వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మేయర్ యాదగిరి సునీల్ రావు ను శాలువాతో సత్కరించారు.

# తెరపైకి.. మేడిపల్లి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేరును కూడా పరిశీలిస్తున్నారని సమాచారం. త్వరలో స్థానిక సంస్థల, పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ క్యాడర్ ను సమర్థవంతంగా ముందుకు నడిపించగల సత్తా ఉన్న ప్రజాప్రతినిధులకే డీసీసీ బాధ్యతలు అప్పగించాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పీసీసీ నాయకత్వానికి సూచించారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత డీసీసీ చీఫ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానంలో మేడిపల్లి సత్యంకు బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపై పీసీసీ వర్గాలు ఆరా తీస్తున్నాయని తెలుస్తోంది. యువకుడు, ఉత్సాహవంతుడు, ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొనే సత్తా ఉన్న నేతగా ఇప్పటికే గుర్తింపు ఉన్నందున సత్యంకు బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందనే సూచనలు వస్తున్నాయి. త్వరలోనే డీసీసీ అధ్యక్షులను మార్చేందుకు కసరత్తు జరుగుతున్న తరుణంలో నూతనంగా మరో పేరు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. - కరీంనగర్,ఎలగందల్ టైమ్స్



- డీసీసీ చీఫ్ పదవికి పరిశీలన
- ఎమ్మెల్యేలకే అప్పగించాలన్న హైకమాండ్
- ఆరా తీసిన పీసీసీ వర్గాలు

2



## ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేద్దాం

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో.. ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో... ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారం లో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పడున్నదించడం విశేషం అన్నారు.

2

## ఫిబ్రవరి 3 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- ఇటీవల సమీక్ష నిర్వహించిన కలెక్టర్
- భక్తులకు సకల వసతులు కల్పించాలని ఆదేశం

4

# తెరపైకి మేడిపల్లి...

- డీసీసీ చీఫ్ పదవికి పరిశీలన...
- ఎమ్మెల్యేలకే అప్పగించాలన్న హైకమాండ్...
- ఆరా తీసిన పీసీసీ వర్గాలు...



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేరును కూడా పరిశీలిస్తున్నారని సమాచారం. త్వరలో స్థానిక సంస్థల, పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ క్యాడర్ ను సమర్థవంతంగా ముందుకు నడిపించగల సత్తా ఉన్న ప్రజాప్రతినిధులకే డీసీసీ బాధ్యతలు అప్పగించాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పీసీసీ నాయకత్వానికి సూచించారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత డీసీసీ చీఫ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానంలో మేడిపల్లి సత్యంకు బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపై పీసీసీ వర్గాలు ఆరా తీస్తున్నాయని తెలుస్తోంది. యువకుడు, ఉత్సాహవంతుడు, ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొనే సత్తా ఉన్న నేతగా ఇప్పటికే గుర్తింపు ఉన్నందున సత్యంకు బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందనే సూచనలు వస్తున్నాయి. త్వరలోనే డీసీసీ అధ్యక్షులను మార్చేందుకు కసరత్తు జరుగుతున్న తరుణంలో నూతనంగా మరో పేరు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని దక్కించుకునేదెవరు .. అన్న దానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లాల పునర్విభజన తర్వాత పార్టీ నాయకత్వం 2017లో చేపట్టిన నియామకాల్లో భాగంగా డీసీసీ బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా రెండోసారి కూడా ఆయనకే పొడగింపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పార్టీ వ్యవహారాలన్నీ సాఫీగా సాగుతూ వచ్చినా.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే కవ్వంపల్లి తన స్థానంలో మరొకరికి అవకాశం ఇవ్వాలంటూ పీసీసీ నాయకత్వాన్ని కోరుతూ వచ్చారు. అయితే ఎన్నికల కారణంగా కొంతకాలం పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి పొడగిస్తూ వచ్చారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన పీసీసీ అధ్యక్ష నియామకం పేరిట మరికొంత కాలం వాయిదా పడగా.. కొత్త పీసీసీ అధ్యక్షునిగా సర్దుకునే సరికి ఏడాదికాలం కాస్తా గడిచిపోయింది. దీంతో డీసీసీ నూతన అధ్యక్ష నియామకంపై పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రోజురోజుకు పెరుగుతూ వస్తోంది.

**అధిష్టానవర్గం ఆదేశాలే...**

ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇక్కడ.. తర్వాత ఢిల్లీలోనూ పార్టీ ముఖ్య నేతలతో మంతనాలు జరిపారు. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సవాల్ గా తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే నూతనంగా నియమించనున్న డీసీసీ అధ్యక్ష బాధ్యతలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అప్పగించడం ద్వారా పార్టీ శ్రేణులకు ఒక భరోసా ఉంటుందనే సూచన చేశారని చెబుతున్నారు. ఒకవైపు బీజేపీ.. మరోవైపు బీఆర్ఎస్ నుంచి గట్టిపోటీ ఎదురుకానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను ఎన్నికల రణరంగం వైపు నడిపించాలంటే సమర్థవంతమైన నేతకే ఆ బాధ్యతలు అప్పగించాలంటూ హైకమాండ్ సూచించిందని చెబుతున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ జిల్లా అధ్యక్షు నిగా ఉంటే కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా స్పందించే అవకాశం ఉంటుందని కూడా తెలుస్తోంది. ఈ కారణంగానే ఎమ్మెల్యేలకే పార్టీ పగ్గాలు ఇవ్వాలని పీసీసీ నాయకత్వం నిర్ణయానికి వచ్చిందని సమాచారం.

**తెరపైకి సామాజిక కోణం...**

గడిచిన ఏడాది కాలంగా పార్టీ నాయకత్వం ఆలోచనలో కరీంనగర్ పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావుకు డీసీసీ బాధ్యతలు అప్పగించడం ఖాయమనే ప్రచారం జోరుగా సాగింది. అయితే పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీలకు డీసీసీ బాధ్యతలు అప్పగించాలంటూ ఆ వర్గానికి చెందిన పలువురు నేతలు కూడా ఇప్పటికే కోరుతున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ కూడా తన స్వంత జిల్లాలో బీసీలకే అవకాశం కల్పించాలంటూ ఆ వర్గాలు కోరుతున్నాయి. మరోవైపు దళిత సామాజికవర్గానికి చెందిన కవ్వంపల్లి స్థానంలో మరొకరిని నియమిస్తే అదే సామాజికవర్గానికి అవకాశం ఇస్తే బాగుంటుందని కూడా మరికొందరు సూచిస్తున్నారు. అదే సమయంలో పార్టీ నాయకత్వం ఆలోచనలో కూడా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేరు పరిశీలనలోకి రావడం గమనార్హం. ఢిల్లీలో ఏఐసీసీ నాయకత్వంతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చర్చలు ముగిసిన నేపథ్యంలో మొత్తానికి ఈ నెలాఖరులోగా జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్ష పదవి నియామకం కొలిక్కివస్తుందని తేలిపోయింది.

**ఉస్మానియా నుంచి అసెంబ్లీకి...**

విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆసక్తితో ఉన్న మేడిపల్లి సత్యం తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి వివిధ హోదాల్లో పని చేశారు. 2004 నుంచి 2006 వరకు ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. 2006-07 వరకు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2006 -07 వరకు ఉమ్మడి రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ కో ఆర్డినేటర్ గా పని చేశారు. 2012లో కరీంనగర్ లోక్ సభ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో టీడీపీలో చేరిన మేడిపల్లి సత్యం 2014లో చొప్పదండి నుంచి పోటీ చేశారు. ఆ తర్వాత 2017లో రేవంత్ రెడ్డితో కలిసి టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధికార ప్రతినిధి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి రెండోసారి ఓటమి చవిచూశారు. అయినా కూడా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని పార్టీని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే రవిశంకర్ పై 37 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.

## గంగాధర గడ్డపై గోదారమ్మ పరవళ్ళు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రైతులు సాగుచేసిన యేసంగి పంటలకు చివరి మడి వరకు సాగునీరు అందించడానికి గంగమ్మ తల్లి గంగాధర గడ్డపై అడుగు పెట్టింది. ఈ సాయంత్రం నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో గోదారమ్మ పరవళ్ళు తొక్కింది. చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సాగుచేసిన ఇంచు భూమి కూడా ఎండిపోకూడదన్న సదుద్దేశంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి ఎమ్మెల్యే నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించారు తాము సాగు చేసిన పంటలు ఎండిపోకుండా సకాలంలో నీటిని విడుదల చేయించిన మేడిపల్లి సత్యం కు రైతుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావద్దని, రైతులు సాగు చేసిన చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని భరోసా కల్పించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏనాడు జనవరి మాసంలో నీళ్లను విడుదల చేయించలేదని పేర్కొన్నారు. పంటలకు నీరు అందించాలంటే రాళ్ల వాన పడి పంటలు నష్టపోయామని అనుకోవాలని రైతులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది. ప్రాజెక్టు వద్ద కరెంటు సమస్య ఉన్న అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించామని తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జనాలను విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సప్తగిరి కాలనీలో మస్జిదే రహమానియాలో.. ఫార్చ్యున్ మెడికేర్ ఆసుపత్రి సౌజన్యంతో... ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రత్యక్ష పరోక్ష సహకారం లో భాగంగా ఇలాంటి ఉచిత మెగా వైద్య నిర్వహించడం అభినందనీయమన్నారు. నిష్ణాతులు గల డాక్టర్ల బృందం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా పేదలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తోడ్పడున్నదించడం విశేషం అన్నారు. ప్రజాహితం కోసం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆల్ బీసీ మైనారిటీస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి మహాకవి సినారె

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కల్మషం తెలియని మహామనీషి, బహుముఖ ప్రజ్ఞాశాలి,ప్రజల మనసు దోచుకున్న పాటలనందించిన సినీ గేయ కవి, నిర్మోహమాటంగా మాట్లాడే మహాకవి సినారెయని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు సినారె కవితా పురస్కార కమిటీ చైర్మన్ డాక్టర్ ఎడవెల్లి విజయేంద్ర రెడ్డి అన్నారు.ఆదివారం రోజున కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన విశ్వంభరుడు కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినారె తెలియని తెలుగు వారుండరని, పలు ప్రక్రియలలో శతాధిక గ్రంథాలను మనకు అందించిన మహాకవియని అన్నారు.ఆయనతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ సినారె బహుభాషావేత్తయని ,శబ్ద సౌందర్యాన్ని గుర్తించిన కవియని,అందరిని ఆదరించిన అలుపెరుగని సాహితీ దిగ్గజమని అన్నారు.నేలపై నడయాడిన సరస్వతీ రూపమని తెలిపారు.ఆత్మీయ అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది,ఉదయ సాహితి జిల్లా అధ్యక్షులు ఎర్రం రాజారెడ్డి మాట్లాడుతూ సినారె




మన కరీంనగర్ జిల్లాలో జన్మించడం మన అదృష్టమంటూ ఆయనపై చక్కని కవితను వినిపించారు. అన్నాడి గజేందర్ రెడ్డి ప్రధాన వక్తగా పుస్తకాన్ని సమీక్షించగా నగునూరి రాజన్న ఆహ్వానం పలికారు.కార్యక్రమంలో వేములవాడ ద్రోణాచార్యులు,గంప ఉమాపతి,బొమ్మకంటి కిషన్,పి.సత్యనారాయణరాజు,బొద్దుల లక్ష్మయ్య,రాపర్తి వెంకటేశ్వర్లు, సంపత్ కుమార్, జితేందర్ రావు గూడెపు కుమార్, వెల్మల జయపాల్ రెడ్డి ,దామరకుంట శంకరయ్య ,నడిమెట్ల రామయ్య ఇటిక్యాల రాము,మఠం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పురస్కారాలు బాధ్యతలను పెంచుతాయి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: విభిన్న రంగాలలో సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులను గుర్తించి వారిని తగు రీతిలో సత్కరిస్తూ ప్రోత్సాహాన్ని అందించడంలో ఆర్యాణి సకల కళా వేదిక ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని శతాధిక గ్రంథ ప్రచురణ కర్త భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ అన్నారు.ఆదివారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో దూడపాక శ్రీధర్ అధ్యక్షతన జరిగిన శ్రీ ఆర్యాణి సకళ కళా వేదిక సంక్రాంతి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ ప్రచురించిన ఇంతకీ నువ్వెవరు కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ పురస్కారాలు మన బాధ్యతలని మరింతగా పెంచుతాయని, సమాజ హితం కోసమే మనం ప్రయత్నించాలని అన్నారు. జ్యోతిష్య, వాస్తు, పౌరోహిత్యం, చిందు యక్షగానం,సాహిత్యం తదితర రంగాల్లో విశిష్టమైనటువంటి సేవలు అందించిన 73 మంది ప్రముఖులకు సంక్రాంతి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ స్త్రీ కంఠ గాయకులు డా.దీక్షితుల సుబ్రహ్మణ్యం, రచయిత పారిశ్రామికవేత్త ఓమర్ ఎజాస్ ఖాన్, ప్రముఖ కవి సమీక్షకులు పొర్ల వేణుగోపాలరావు, ప్రముఖ యోగా గురువు వి. కే. వి.కె. కళాధరరావు, కరీంనగర్ జిల్లా పతంజలి యోగాసమితి ప్రధాన యోగ శిక్షకులు బుర్ర లక్ష్మీనారాయణ ,తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులు ఢిల్లీ, ప్రముఖ స్త్రీఅలంకరణ నిపుణులు కలర్స్ బ్యూటీ క్లినిక్ కుంచాల లావణ్య , పారిశ్రామిక వేత్త అరిసెనపల్లి శ్రీనివాస్ ముప్వ హరీష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ తల్లి ఉత్సవాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భక్తులకు కొంగుబంగారమై వరాలనిస్తున్న బంగారు మైసమ్మ తల్లి ఉత్సవాలను ఆదివారం రోజున హౌసింగ్ బోర్డు కాలనీలోగల నారదాసు వసంతరావు – స్రవంతమ్మ దంపతుల ఇంట్లో ప్రతిష్టించిన బంగారు మైసమ్మ తల్లి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ఉదయం నుండే భక్తులు తరలివచ్చి. అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.. కోరిన కోర్కెలు నెరవేరాయని భక్తులు వివిధ రకాలుగా అమ్మవారికి మొక్కులు సమర్పించారు. కొంతమంది యాటపిల్లలతో..మరి కొంతమంది బోనముతో, ఇంకొందరు నిలువెత్తు బంగారం (బెల్లం )సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలని భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.



కళాకారులు పాడిన అమ్మవారి కీర్తనలు భక్తులను పులకించేల చేసాయి. సుమారు 1000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నారదాసు వసంతరావు మాట్లాడుతూ.. మా ఇంట్లో వారికీ కలలో అమ్మవారు దర్శనం ఇచ్చి ఇంట్లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయాలని చెప్పారని, ఈ సందర్భంగా గత పది సంవత్సరాల క్రితం అమ్మవారి విగ్రహాన్ని మా ఇంట్లోనే ప్రతిష్టించామని..ఇంట్లో అమ్మవారు వెలసిన విషయం తెలుసుకున్న భక్తులు..ఆలయానికి వచ్చి అమ్మవారిని ధర్శించుకుంటున్నారని తెలిపారు.

ప్రతి సంవత్సరం రెండుసార్లు సంక్రాతి పండుగ తరువాత వచ్చే మొదటి ఆదివారం రోజున మరియు ఆషాడమాసం లో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని.. మొదట 25 కిలోల బియ్యంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని మొదలు చేశామని.. ఈరోజు సుమారు 200 కిలోల బియ్యంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు వెలసిల్లిందని, అమ్మవారిని చాలామంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారని, తెలిపారు. వారు కోరిన కోరికలు నెరవేరడంతో వచ్చి ఇక్కడ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారని తెలిపారు.అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం 2కేరన్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం రోజున మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ గీత భవన్ చౌరస్తా నుండి కమాన్ చౌరస్తా వరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. పార్టీ నిరంతరం పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, కూలీలు, వృత్తిదారులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీఅన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ 1987 - 88 వ సంవత్సరం పదవ తరగతికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నగర శివారులో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించుకున్నారు. 36 సంవత్సరాల తర్వాత అందరం ఇలా కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని వారు తెలిపారు. అదేవిధంగా. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉండడం 1987-1988 బ్యాచ్ కి గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరియోగ క్షేమాలను కనుక్కుంటూ.. బాగోద్వేగాలకు గురయ్యారు. అదేవిధంగా చిన్ననాడు చేసినటువంటి చిలిపి పనులను గుర్తు తెచ్చుకొని, ఒకరినొకరు సరదాగా ఆటపట్టించుకున్నారు.

## బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షుడికి సన్మానం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: బిజెపి బెజ్జంకి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిపాక రాజును సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు..... సొల్లు అజయ్ వర్మ కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం... బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలని..... ఒక కార్యాచరణ తీసుకొని మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపేంతవరకు ఉద్యమాలను చేపట్టాలని పార్టీలకతీతంగా అన్ని యువజన సంఘాలను మహిళా సంఘాలను మాజీ సర్పంచ్లను ఎంపీటీసీలను మేధావి వర్గాన్ని అందర్నీ కలుపుకొనిమంత్రివర్యులు వచ్చినట్లయితే తప్పకుండా మనం అనుకున్నది సాధించుకుంట ఆటపట్టించుకున్నారు.

## మాధవ సేవాసమితి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని హనుమాన్ నగర్, వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయా ప్రాంతంలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఉచిత వైద్యసేవలనువినియోగించుకున్నారు. ఇట్టి శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు, డాక్టర్ ఎల్. శేషశైలజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే జనరల్ ఫిజీషియన్ స్వాతి , పిల్లల వైద్య నిపుణులు కే సప్త ఋషి, డాక్టర్ లికిత ఎం . ఎస్ ఈ న్ టీ, ఆస్మా బేగం ,తోట ప్రమోద్ , చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, అస్మా అంజుమన్ లతోపాటు డాక్టర్ల సహాయక బృందం కూడా ఈ క్యాంప్ లో వైద్య సేవలు అందించారు . ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు . రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికారము ద్వారా వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారందరికీ మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్.శేషా శైలజ మాట్లాడారు. ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలుపాటించాలన్నారు.

## ప్రజావాణి రద్దు




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కలెక్టరేట్లో సోమవారం నాడు (20.01.2025)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులందతా క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణిరద్దుచేస్తున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.



# ఫిబ్రవరి 3నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్లోని మార్కెట్ రోడ్లో వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆ ఉత్సవాలకు కరీంనగర్ తోపాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో వారికి సకల వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఫిబ్రవరి మూడో తేదీ నుంచి పదో వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇటీవల బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ అధికారులతో జిల్లా కలెక్టర్? పమేలా సత్పతి సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.

### పకడ్బందీ ఏర్పాట్లు..

అధికారులు తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని కలెక్టర్? అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులు మున్సిపల్ శాఖ అధికారులు చూసుకోనున్నారు. భక్తుల రద్దీ దృష్యా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ఈ మేరకు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయనున్నారు. బారికేడ్లతో క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ఇప్పటి నుంచి ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులకు సకల వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నది..ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం రోజున " అధ్యయనోత్సవం" దివ్య ప్రభంధ పారాయణం సాయంత్రం ఆరు గంటలకు పరమ పదోత్సవం జరుగుతుంది. నాలుగో తేదీ మాఘ శుఎ షష్ఠి, మంగళవారం రోజున ఉ? 9:00 గం?లకు " అకురార్పణ" గౌరీ శంకరస్వామి దేవస్థానము (శివాలయం), పాతబజార్. కరీంనగర్ నుంచి పుట్టమన్ను తీసుకురావడం సా? 6:30 నిఎలకు "శేషావాహన సేవ" ఉంటుంది.

# మాతృభాషతోనే జాతి సాంస్కృతిక వారసత్వ రక్షణ

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మాతృభాష రక్షణతోనే జాతి సాంస్కృతిక వారసత్వ రక్షణకు స్థిరత్వం ఏర్పడుతుందని మేధావులు' రచయితలు తెలుగు భాష వికిసానికి విస్తరణకు కృషి చెయ్యాల్సిన తరుణం ఆసన్న మైందని అన్నారు. తెలుగు భాష రక్షణలో తెలుగు పండుగలు' ఆచార సాంప్రదాయాల 'విస్తరణలో సుస్థిరతలో మేధావులు రచయితలు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలంగాణ ఎడ్యుకేషన్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య అభిప్రాయపడ్డారు.నేడు హైదరాబాద్లో నార్సింగ్ ఓం కన్వెన్షన్ లో తెలుగు సంగమం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సమ్మేళనం 2025 కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ ఎకానమిక్ ఫోరం తెలంగాణ



ఎడ్యుకేషన్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడంతెలుగు పండుగలు సంక్రాంతి సంబరాలు గంగిరెద్దుల ప్రదర్శన తెలుగు వంటకాలు రుచులు ప్రపంచానికి చాటి భారత్ ను ప్రపంచ గుర్తింపును తెచ్చి విశ్వగురువు స్థాయికి చేర్చుతాయని అభిప్రాయపడ్డారు. జాతి గొప్పతనం తన మాతృభాషను పోషించ గల సామర్థ్యంలో ఉంది అన్న ఎపిజే అబ్దుల్ కలాం వాక్యను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం' పౌరసమాజం రచయితలు తెలుగు సంస్కృతి' జాతి ఖ్యాతిని నిలబెట్టడానికి ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో కాకులారం కృష్ణ దేవేంద్రరావు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గంగిరెద్దుల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు సంస్కృతి ఆధ్యాత్మికత ఉట్టిపడే పాటలు పాడుతూ సభికులను అలరించారు.

# వేములవాడలో కాపు సంఘం కార్యాలయం ప్రారంభం..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం గల వేములవాడలోనీ మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం రోజున ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన మున్నూరు కాపు సంఘం కార్యాలయాన్ని శ్రీ కొండ దేవయ్య రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం గారు ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభ కార్యక్రమముతో పాటుగా, పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు.



ఇట్టి కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర నేతలతో పాటుగా, రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి మున్నూరు కాపు సంఘం జిల్లా నేతలు,మండల,పట్టణ,గ్రామాల నేతలు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ముఖ్య నేతలను రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య గారు ఘనంగా సన్మానించారు.

తదుపరి జరిగిన సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య గారు ప్రసంగిస్తూ వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం లో ఉత్తర తెలంగాణ



జిల్లాలకు చెందిన మున్నూరు కాపు సంఘం కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే, ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఇట్టి కార్యాలయము అందుబాటులో ఉంటుందని, కార్యక్రమాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో వేములవాడలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ కొండ దేవయ్య గారు అన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అన్నారు.

# వాకర్స్ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తాం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: సముద్రం గండి ప్రాంతానికి చాలా గొప్ప చరిత్ర ఉందని రాష్ట్ర రవాణా శాఖ, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గం ప్రాంతంలోని సముద్రం గండి ప్రాంతంలో కరీంనగర్ కాశ్మీర్ గడ్డ ( ఉమెన్స్ కాలేజ్) వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మేయర్ యాదగిరి సునీల్ రావు ను శాలువాతో సత్కరించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పలు జ్ఞాపకాలను నెమరు వేస్కొని... ఒకరికొకరు ఆప్యాయతలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ దివంగత నేత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ కాలం నుండే విజయవంతంగా కొనసాగుతుందని గుర్తు చేశారు. ఆనాడు మాజీ మంత్రి పెద్దలు ఎమ్మెస్సార్ స్ఫూర్తితోనే నేటికీ ప్రతి రోజు ఉమెన్స్ కాలేజీలో వాకింగ్ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. మార్నింగ్ మానిటరింగ్ డ్యూటీ ప్రతి ఒక్కరు చేస్తేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరిని దేవుడు చల్లగ చూడాలని వేడుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ 24 వ వార్షికోత్సవం జరపాలని గుర్తు చేయగానే సముద్రం గండి ప్రాంతాన్ని ఎంపిక చేసి మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించడం జరిగిందని... వాకర్ అసోసియేషన్ సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు..ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు..శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు...- రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు...తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు...రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 %+.॥% తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# ఐక్య పోరాటాల ద్వారా మద్దతు ధరలను సాధిద్దాం



ముకుందల మిత్ర భవన్ లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి దినోత్సవం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వున్న%శీ% రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ అధ్యక్షతన జరిగినది. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిలుకూరి వాసుదేవా రెడ్డి మాట్లాడుతూ 1982 జనవరి 19 సాధారణ సమ్మె సాధించిన అతిగొప్ప విజయం "కార్మికుల, కర్షకుల ఐక్యత" అని చెప్పవచ్చు. ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీలు ఒక ప్రకటనను విడుదల చేస్తూ "కార్మిక వర్గం రైతులకు కనీస మద్దతు ధరలు కావాలని, వ్యవసాయ కార్మికులకు గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని,ఆహారధాన్యాలను, ఇతర నిత్యావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తుందని తెలుసుకుని మేమంతా సంతోషిస్తున్నాం". ఈ విజ్ఞప్తిపై డెమొక్రటిక్ సోషలిస్ట్ పార్టీ, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్.ఎస్.పి.), ఫార్వర్డ్ బ్లాక్, సి.పి.ఐ., జనతా, బి.జె.పి. సి.పి.ఐ.యం., లోక్ దళ్, జనతవదల్ పార్టీలు సంతకాలు చేశాయి.

ఈ సమ్మెకు 13 యువజన, విద్యార్థి సంఘాలు మద్దతును ప్రకటించాయి. రైతులు, వ్యవసాయ కార్మికుల అత్యవసర సమస్యలతో కార్మిక వర్గం తమ డిమాండ్లను జోడించడం ద్వారా పెట్టుబడిదారులు, భూస్వాముల పాలనలో అతి నికృష్ట పరిస్థితులలో ఉంటున్న ప్రజలను ఐక్యం చేయడానికి కార్మిక యూనియన్లు చొరవ తీసుకున్నాయి.

## గురుకులాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టండి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది. అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు. అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకుల తో పాటు , ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ద

## ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోండి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కోహెడ మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుచేసిన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ విద్యార్థులు యువత వ్యాయామం ద్వారానే ఆరోగ్యమే మహాభాగ్యం ఓపెన్ జిమ్ ను సద్వినియోగం చేసుకోండి..... సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద స్థానిక శాసనసభ్యులు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న నిన్న ఓపెన్ జిమ్ సెంటర్ ను ప్రారంభించడం చాలా సంతోషకరమని ఈరోజు సందర్శించిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్ర బోస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడ గ్రామానికి చెందిన విద్యార్థులు యువకులు ఓపెన్ జిమ్ సద్వినియం చేసుకోవాలని అన్నారు ఉదయం వేళ మంచి ఆరోగ్యానికి సూచిక వ్యాయమని అన్నారు యువత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అందుకుగాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# క్యాష్ లెస్

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

ఆరోగ్య సహాయత

TELANGANA STATE
PROHIBITION & EXCISE
Duty
Honour
Temperance

Excise
ఉద్యోగులకు, రిటైర్డ్
మరియు డిపెండెంట్ వారికి
నగదు రహిత వైద్య సేవలు

*Cashless*
*/ Reimbursement*
*Super Speciality Hospital Services*

సివిల్ హాస్పిటల్ ప్రక్కన
కరీంనగర్

Helpline :
9985 104 108

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

www.fortunemedcarehospitals.com